# అశాంతిలోంచి ప్రశాంతిలోకి

– ఎస్. రామచంద్రరావు

వరలక్ష్మికి నలభయ్యేళ్లు దాటాయి. చెవుల మీదికి దువ్వుకొని ఒదులుగా జడవేసుకున్న తలకట్టులో అక్కడక్కడ వెండితీగెల్లా తెల్ల వెంట్రుకలు కనిపిస్తున్నాయి. వాటిని తెంపేసుకోవాలని మాత్రం వరలక్ష్మి ప్రయత్నించదు. కళ్లజోడు వెనుక చక్రాల్లాంటి కళ్లు కాకపోయినా, ఆ కళ్ల కింద నల్లచారలు కనిపించకుండా దాచుకొనే ప్రయత్నము చెయ్యదు. కాని ఆకర్షణీయంగా కాటుక పెట్టుకుంటుంది. వరలక్ష్మిలో నలుగుర్నీ ఆకర్షించుకోవాలని చేసే చీరకట్టుగాని, మేకప్పుగాని, నడకగాని, నడతగాని ఏవీ లేవు. అయినా ఆఫీసులో తన సెక్షన్‌లోకి వచ్చివెళ్లే వాళ్లెవరైనా సరే ఆమె మీద చూపు నిలపకుండా పోలేరు. అలాంటి అందం వరలక్ష్మిది. ఆ ముక్కుచాలు మగవాళ్లని పిచ్చివాళ్లని చెయ్యడానికి. తల ఎటుతిప్పినా తళుక్కుమని భ్రమగొలిపే ఒంటి రాతి ముక్కుపుడక ఒక్కటే వరలక్ష్మి పెట్టుకొనే ఆభరణం

మధ్యాహ్నం పూట లంచ్ టైంలో ఆడవాళ్లంతా కలిసి కూచుని మగవాళ్ల మీద జోకులేసుకుంటూ గడిపే టైంలో వరలక్ష్మిమీద ఎవరెవరు ఎలాంటి చూపులు చూసేదీ ఎలాంటి వర్ణనలు చేసేదీ చెబుతుంటే గర్వంగా నవ్వుతూ ఆ మగవాళ్ల మనసుకు జాలిపడేది. వరలక్ష్మిలో ఎక్కడ వెకిలి వేషాలు లేవు. ఎంతో హుందాగా ఉంటుంది. ఆఫీసు పని విషయంలో కూడా ఎవరైనా ఏమైనా అంటే, తకీమని రిపార్టీ ఇచ్చేది. హాసెపివ్ ఉమన్ అనిపించుకుంది. ఎవరైనా వచ్చి పలకరించి నర్మ గర్భంగా తన అందాన్ని ప్రశంసించినా నవ్వి ఊరుకొనేది — ఎక్కడ తనమీద స్కాండల్స్ వస్తాయోనని భయం. మంచి చదువు, సంస్కారం, పెద్ద జీతం, గౌరవం పుచ్చుకొనే నేచర్ వరలక్ష్మి అందానికి మంచి ఎస్సెట్స్.

అలాంటి వరలక్ష్మికి ఏమిటో మనసులో అశాంతి అనిపించడం ప్రారంభించింది. వరలక్ష్మికి జీవితంలో ఏమీ లోటులేదు. కష్టాలు లేవు. తానెంత చెబితే అంతగా నడుచుకొనే భర్త కూడా మరో సంస్థలో పెద్ద ఆఫీసర్. రోజూ ఆయనే వచ్చి స్కూటర్ మీద దింపి, మళ్లీ ఎక్కించుకొని వెళ్తుంటాడు. చక్కని సంసారం అనడానికి, వరలక్ష్మికి ఇద్దరు పిల్లలు. అత్తామామల దగ్గర ఉండి చదువు కుంటున్నారు. చిలకా గోరింకల్లా ఆడింది ఆటగా పాడింది పాటగా సాగిపోయే సంసారం. సుఖానికి కొరతలేదు. భర్త కూడా తన ఇష్టాన్నిబట్టే తనతో కలుస్తుంటాడు. పూజలు, భక్తీ ఉన్న సంప్రదాయపు పిల్లలు. ఎక్కడా పైట తొలిగేపాటి అశ్రద్ధకూడా వరలక్ష్మికి లేదు. పాతకాలపు ముందు గుండీల జాకెట్లు, లోపల నిండైన బ్రా తప్ప ఈ కాలపు బ్రాసరీలు కూడా వేసుకోదు. అయినా వరలక్ష్మి కటాక్షాల కోసం తాపత్రయపడే వాళ్లున్నారు. వరలక్ష్మిని మాటల్లోకి దింపి సెక్స్ ధ్వనించేట్లు మాట్లాడేవాళ్లున్నారు. అలాంటివాళ్లతో వరలక్ష్మి గొడవకూడా పెట్టుకుంది ఎదురు తిరిగింది. నాకు చక్కని భర్త, చక్కని పిల్లలూ ఉన్నారు అని వాళ్లతో అనేసింది.

మరి ఇప్పుడు వరలక్ష్మి మనసులో ఆమెకే తెలియని అశాంతి ఏమిటి?

ఓరోజున 'రాత్రంతా నిద్రపోయినట్లు లేరేమిరు' అని పలకరించాడు రామారావు. ఇంకోడైతే ముక్కుపుటాలు బిగించి ఏదో మాట పనాలువ అనేసేదేగాని, రామారావు వయస్సు అరవై పైబడ్డాయి. అందుకని నవ్వి ఊరుకుంది.

రామారావు ఆ ఆఫీసులో చేరి కొన్నేళ్లయినా, రోజూ ఆయన్ని చూస్తున్నా, తనతో ఆయన పలకరింపుగా మాట్లాడ్డం ఇంతకు ముందు జరుగ లేదు. ఆలోచనలతో నిద్రపోనందువల్ల ముఖం జేవురించిందా కళ్లు ఎర్రగా ఉన్నాయా? తన అందం చెదిరిందా? ఎన్నడూ మాట్లాడని రామారావు తనతో తననిద్రలేనితనాన్ని గురించి ఎందుకన్నారు? వెంటనే టాయిలెట్‌కు వెళ్లి ఓసారి ముఖం చూసుకుంది. ఏం? అందంగానే ఉందే! అయినా ఓసారి నీళ్లతో కడుక్కొని మళ్లీ బొట్టుబిళ్ల మదుట అద్దుకొని వచ్చి సీట్లో కూచుంది. ఇదంతా గమనించినట్లు రామారావు [illegible]ర్వారు. వరలక్ష్మి కూడా అనుకోకుండా నవ్వింది.

మరునాడు రామారావు వస్తూనే 'నమస్కారం వరలక్ష్మిగారూ! అన్నాడు. తను నమస్కరించేలోగానే 'ఇవ్వాళ ఫ్రెష్‌గా ఉన్నారు' అన్నారాయన. తను దిగులుగా ఉంటే ఆయనకెందుకు, హుషారుగా ఉంటే ఆయనకెందుకు— అని క్షణంసేపు అనుకుంది వరలక్ష్మి. కాని, పోనీలే తనను గురించి వక్రంగా మాట్లాడేవాళ్ల మధ్య ఓ మంచి పలకరింపు లభించిందికదా, అయినా వయసులో పెద్దవారు అనుకొని 'నలతగా ఉంటోందండి' అంది. రామారావు చిరునవ్వుతో 'ఉత్త నలతేనా' అన్నారు. ఛీ! నలభయ్యేళ్లు దాటి ఇంకా గర్భవతి కావడమా అనే భావం మనసులో కదిలి వరలక్ష్మి తనలో తానే నవ్వుకుంది. అంటే, ఇంకా గర్భవతిని అయ్యేటంత బలంగా, అందంగా ఉన్నానన్నమాట! రామారావుకే అలా అనిపించినందుకు వరలక్ష్మి గర్వంగా ఒకసారి తన ఒళ్లంతా చూపుల్తో తడుముకుంది. రామారావు 'అయితే మాత్రం ఏమిటండీ! హాయిగా కనేసెయ్యండి' అన్నారు. రామారావు ఛలోక్తులు వేస్తూ తాను నవ్వుతూ ఇతరులను నవ్విస్తూ ఆయన సెక్షన్‌లో ఓ ఆకర్షణ కేంద్రంగా ఉంటారని తెలుసుగాని, ఎప్పుడూ తనతో ఆయన ఇలా మాట్లాడక పోవడంవల్ల వరలక్ష్మిలో ఓ ఆసక్తి అంకురించింది.

తలవంచుకు పని చేసుకుంటున్న రామారావు ముందు ఏదో ఆకారం నిలబడినట్లయి తల ఎత్తిచూశాడు. తన టేబుల్ ముందు వరలక్ష్మి!

'రామారావుగారూ! రండి, టీకి వెళ్లి వద్దాం' అంది వరలక్ష్మి. చుట్టుపక్కల వాళ్లంతా ఆశ్చర్య పడ్డారు. వరలక్ష్మి మీద కన్నేసి ఉంచి ఆమె కొరుకుడు పడకుండా ఉండడం వల్ల నిరాశకు లోనైన వాళ్లకు వరలక్ష్మి, రామారావు కలిసి టీకి వెళ్లడం కళ్ల నీళ్ల పర్యంతమైందీ 'పోనీపాపం, ముసలాడికి దసరా పండగ' అని వ్యాఖ్యానించారు.

కాంటీన్లో వరలక్ష్మి, రామారావు కలిసి టీ తాగుతుండడం గమనించినవాళ్లు ఎవరు పే చేస్తారోనని ఆసక్తిగా చూశారు. కౌంటర్ వద్ద నేనంటే నేనని మర్యాదకు ఇద్దరూ పోవడంతో వాళ్లిద్దరిమధ్యా స్పర్శకూడా గమనించారు. రామారావు పే చేశారు. 'ఆ మాత్రం స్పర్శకు ముసలాడు చెయ్యక చస్తాడా?' అనుకున్నారు.

టీ తాగుతున్నప్పుడు వరలక్ష్మి 'వెకిలి చూపులూ, వెధవ మాటలూను'అంది.

'ఎవరిది? నావా?' అన్నారు రామారావు.

'ఛా! ఈ ఆఫీసులో సజ్జు అలాంటిది' అని వివరించింది వరలక్ష్మి. 'ఎవరితో మాట్లాడినా ఇబ్బందే' అంది.

'నావల్ల మీకేమీ ప్రమాదం లేదండోయ్ వరలక్ష్మిగారూ' అన్నారు రామారావు.

ఆ మాటకు వరలక్ష్మికి నిజంగా నవ్వొచ్చింది. మనిషి నీచ భావాలపుట్ట. వాటినుంచి బైట పడడమే సంస్కారం. లోపల ఎన్నెన్నో కోరికలుంటాయి. వాటిని నిగ్రహించుకోడం, అనువైనప్పుడు గ్రహించు కోడం కూడా సంస్కారమే. అందాన్ని బట్ట బయలు చేసుకోకుండా మీలా పొందికగా ఉండడమూ సంస్కారమే' అంటున్న రామారావులో తనమీద అభిమానమూ, సానుభూతి, ఆత్మీయతా వరలక్ష్మికి తోచాయి. తన కష్టసుఖాలు, కలతలు రామారావుతో చెప్పుకోవచ్చుననే ధైర్యం వరలక్ష్మిలో కలిగింది.

'నా జీవితానికి ఏమీ లోటులేదు. ధర్మరాజు లాంటి భర్త, ప్రామిసింగ్ పిల్లలూ ఉన్నారు. అయినా ప్రతివాడూ నామీద చనువుగా చూపులు సారించే వాడే. నాకొంగు తగిలినా చాలుననుకొనేవాడే. ఆడదంటే అందమే తప్ప ఇంకెందుకూ పనికిరాద నుకొనేవాడే...' ఆవేశపడుతోంది వరలక్ష్మి.

'అలాంటివాళ్లున్నారని మీకు తెలుసు కదా, మీకూ నాకూ కూడా సంబంధం అంటగట్టగలరు. పదండి పోదాం' అన్నారు రామారావు.

'ఎవ్వరూ నమ్మరు'

'ఏంధైర్యం' అన్న రామారావు తనని మెచ్చుకుంటున్నాడనుకొంది వరలక్ష్మి. 'ధైర్యం కాకేమిటి? నాకున్న ధైర్యం ఎవరికీ లేదు. నేనొకరి జోలికిపోను, నాజోలికి ఎవరైనా వస్తే ఊరుకోను. కాని, చాలారోజులబట్టి చూస్తున్నాను. మీరు సరదాగానూ ఉంటారు, గౌరవంగానూ ఉంటారు. నాకది చేత కావడం లేదు' అంది.

మరునాడు రామారావు టేబుల్ ముందు నిలబడి 'నమస్కారమండీ' అని పలకరించింది

'అవును, నా ముఖంలో మీకేమీ మార్పుకనిపించలేదా?' అన్నారు రామారావు.

'లేదే, ఏం అలా అంటున్నారు?'

'రాత్రంతా నిద్రలేదు. మీ ఆలోచనలే. నన్ను నిన్న మీరు టీకి పిల్చుకెళ్లినందుకు మా సెక్షన్‌లో ఎంతమంది నన్ను అభినందించారో. ఆ సంతోషంతో బాగా యంగైపోయాను. అలా కనిపించడం లేదూ' అన్నారు గడగడా రామారావు.

వరలక్ష్మి గలగలా నవ్వేసింది. 'పోనీ మిమ్మల్ని నిద్రపోనీకుండా చేశాను. అది తెలిస్తే ఈ ఆఫీసులో ఇంకెంతమంది నిద్రకు దూరమౌతారో వాళ్లఖర్మ' అంది.

'ఎవర్ని గురించి అంటున్నారు?'

'ఆఫీసుల్లో అధికారాలు వెలగబెట్టేవాళ్లంతా ఇంట్లో కుక్కిన పేనులై ఉంటారు. ఆఫీసులో



## బిజీ రజనీ

దక్షిణాది హీరో రజనీకాంత్ ఇప్పుడు హిందీలో కూడా బిజీ అవుతున్నాడు. 'హమ్' విడుదలై విజయవంతం కావడంతో రజనీకాంత్ ఒకేసారి ఆరు చిత్రాలలో బుక్ అయ్యాడట. అందులో నాలుగు మన దక్షిణాది వారు తీస్తున్నవే.



ఆడవాళ్లతో మన్మధులమకొని ప్రవర్తించే వారంతా వాళ్ల ఆడవాళ్ల మీద అదుపులేని వాళ్లే అయి ఉండాలి'

'సరేలెండి వరలక్ష్మిగారూ! రకరకాల మనస్తత్వాలవారుంటారు. అందరూ మనతత్వానికి అనుకూలంగా ఉండాలనుకుంటే ఎలా?'

'మీరు ఎలా అందరితో మంచిగా ఉండగలుగుతున్నారు?'

'నా సంగతి వేరు. నేను పెద్దవాళ్లలో పెద్ద విషయాలు చర్చిస్తాను. చిన్నవాళ్లతో చిన్నవిషయాలు చర్చిస్తాను. మీకు తెలియదేమో, అవసరమైతే బూతులు కూడా మాట్లాడతాను. ఎవరితో ఎలా ఉంటే వాళ్ల ఆదరణ మనం పొందగలమో అలా ఉండడం నా జీవితానుభవాన్నిబట్టి అవసరమైపోయింది. అలాగా అలవాటైపోయింది'

'అందుకే మీరంటే నాకిష్టం' అంది వరలక్ష్మి.

'బతికించారు. నామీద ధ్వజమెత్తుతారేమో ననుకున్నాను' అన్నారు హుషారుగా రామారావు.

ఇంకోరోజున 'మీరింత సరదాగా హుషారుగా యంగ్‌గా ఎలా ఉండ గలుగుతున్నారు?' అంది వరలక్ష్మి.

'ఏం నాలో ముసలి ఛాయలు కనిపిస్తున్నాయా?

'ఏమిటో అశాంతి, అసంతృప్తి సమస్యలూను'

'ఎప్పుడు సుఖాన్ని గురించే ఆలోచించుకోండి, సరదాగా ఉండొచ్చు. సమస్యల్ని తేలిగ్గా నవ్వేసెయ్యండి. మనసు ఎలా ఉంటే ఆనందంగా ఉంటుందో అలా చేసెయ్యండి'

'అలా సాధ్యపడుతుందా?'

'నేను సరదాగా ఉంటున్నానా లేదా, నాకు మాత్రం సమస్యలు లేవా?'

'అదే, మీరీ వయస్సులో కూడా ఇంత సరదాగా ఇంత ఆరోగ్యంగా ఇంత యాక్టివ్‌గా ఎలా ఉండ గలుగుతున్నారు?'

'వరలక్ష్మిగారూ! వయస్సు శరీరానికి వస్తే రావచ్చు. మనసు ముసలిది కాకుండా ఉంటే, శరీరం మీద దాని గ్రిప్ సడలదు. మనసు యంగ్‌గా ఉంటే చాలు.'

'అంటే?'

'మీరేమీ అనుకోనంటే చెబుతాను'

'అనుకోడానికేముంది? మీరు ఇంత యాక్టివ్‌గా ఉంటున్నారంటే నాకు అసూయగానూ ఉంది, ఆసక్తిగానూ ఉంది'

'థాంక్స్ ఫర్ ది కాంప్లిమెంట్.'

'ఏదో చెబుతానన్నారు, చెప్పండి!' అంది వరలక్ష్మి.

'అందాన్ని గురించి ఆలోచించడం, అందాన్ని గురించి ఆరాధించడం, అందాన్ని గురించి అనుభూతి పొందడం, అందాన్ని గురించి అభిమానించడం, అందాన్ని గురించి అనుభవించడం— ఈ ఐదు ప్రాణాలతో సుఖం పొందితే అదే మిమ్మల్ని యంగ్‌గా ఉంచుతుంది.'

రామారావు చెప్పింది విని వరలక్ష్మి కాస్తంత సిగ్గుపడింది. ఆమె బుగ్గలు ఎర్రబడ్డాయి.

'అదుగో చూశారా! బ్లష్ అవుతున్నారు. మీ వయస్సు తగ్గిపోయింది. మీరు యంగై పోయారు' అని రామారావు చమవుగా పొగిడాడు.

ఆ రాత్రి వరలక్ష్మి రామారావు మాటలను గురించే ఆలోచించింది. నలభయ్యేళ్లు దాటిన తనకు సెక్స్ ఇంటరెస్ట్ ఎలా పెరుగుతుంది?

ఒక మగవాడి మాటల్లో ఓ ఆడదానికి ఆసక్తి కలిగిందంటే అది సెక్సా? ఆయన వయస్సెక్కడ, తన వయస్సెక్కడ? మనసు యంగ్‌గా ఉంటే చాలు థ్రిల్ ఉంటుందా? ఈ ఆలోచనలతో పాటు భర్త అశక్తతవల్ల కూడా వరలక్ష్మిలో అశాంతి పెరిగింది.

'రామారావు గారూ! లంచ్ టైంలో అలా ఏదైనా హోటల్‌కు వెళ్లొద్దాం.' అంది వరలక్ష్మి ముందు సూచనగా. రామారావు సరేనన్నారు. లంచ్ అవర్‌లో తను బయల్దేరుతూ రమ్మని కనుబొమ లెగరేసింది. ఆమె నడిచిన రెండు నిమిషాలకు రామారావు నడిచారు. ఇద్దరూ బయట హోటల్లో ఫామిలీ రూంలో కూచున్నారు

'ఏమిటో అశాంతిగానే ఉందండీ!' అంది వరలక్ష్మి టేబుల్ మీద రెండు చేతులూ చాచి.

'ఎందుకలా బాధపడ్తారు. టేకిటీజీ' అంటూ రామారావు అనునయ పూర్వకంగా వరలక్ష్మి చేతులమీద చేయివేసి అరచేతులు తన చేతుల్తో రాశారు. వరలక్ష్మి చేతులు వెనక్కు తీసుకోలేదు.

ఎందుకో ఆమె కళ్లల్లో నీళ్ళు తిరిగాయి. 'ఏమిటి, చిన్న పిల్లలాగా— మీవారితో ఏనైనా ప్రాబ్లం వచ్చిందా?' అన్నారు రామారావు. పలక కూడలేదని తలాడించింది వరలక్ష్మి. 'మరి ఎందుకు?' అని వరలక్ష్మి కళ్లు తుడిచి బుగ్గలు నిమిరారు రామారావు.

ఏం మాట్లాడుకోకుండానే ఇద్దరూ కాఫీ తాగి బైటపడ్డారు.

రామారావుతో మాట్లాడుతుంటే అశాంతి అనిపించదు వరలక్ష్మికి. అది సెక్సా?

ఈ ఆలోచనలతో వరలక్ష్మి సతమతమవుతున్న రోజుల్లోనే ఆఫీసులో అనుకోకుండా ఓ ఘట్టం జరిగింది. అది ఎవరూ చూడనందుకు వరలక్ష్మి ఎంతో సంతోషించింది.

రామారావు తన సెక్షన్‌లోంచి బైటికొస్తున్నారు. వరలక్ష్మి కూడా అదే సమయంలో బైటికి వస్తోంది. ఇద్దరూ గది మలుపు తిరుగుతున్నారు. గోడ అడ్డంవల్ల వరలక్ష్మి ఎదురు వస్తున్నట్లు రామారావుకు తెలియదు. రామారావు ఎదురు వస్తున్నట్లు వరలక్ష్మికి తెలియదు. ఇద్దరూ మలుపులో ఢీకొన్నారు. వరలక్ష్మి తనమీద పడకుండ ఆపే ప్రయత్నంలో రామారావు రెండు చేతులూ ఆమె రొమ్ములమీద పడ్డాయి. ఒక్కసారి చలించింది వరలక్ష్మి. రామారావు నవ్వుతూ 'పగటికలలు కంటూ నడిస్తే ఎలా?' అన్నారు. ఐదారు సెకన్లపాటు రామారావు చేతులు వరలక్ష్మి రొమ్ముల మీదే ఉన్నాయి. ఆమె ఆ చేతుల్ని విసిరి కొట్టలేదు. రామారావే చేతులు తీసేసి వరలక్ష్మి రెండు చేతులూ పట్టుకొని 'టేకిటీజీ' అన్నారు.

'ఏం జరిగినా టేకిటీజీ అంటారు. మీకేం?' అని గునిసింది వరలక్ష్మి.

'ఏం జరుగుతుంది?' అన్నారు రామారావు.

వరలక్ష్మి జవాబివ్వకుండానే వెళ్లిపోయింది. తనలో మెదిలిన థ్రిల్, అది సెక్సా?

వరలక్ష్మి ఒక్కతే కాంటీన్‌లో టీ తాగుతోంది. అది గమనించి రామారావు కూడా వెళ్లారు వరలక్ష్మి రెస్పాన్స్ ఇవ్వలేదు.

'కోపం వచ్చిందా?' అన్నారు రామారావు.

'నాకెందుకు కోపం?' అంది వరలక్ష్మి.

'ఇవ్వాళ నాపాలిటి వరం' అన్నారు రామారావు. ఆ మాటవెనక భావమేమిటో వరలక్ష్మికి అర్థమైంది. ఏమిటి, ఆమాట సెక్సా? వరలక్ష్మి ఆలోచనలో పడింది.

'మీ అందాన్ని మెచ్చుకోకుండా ఉండలేను.

## క్లాస్ బుక్స్‌లో సుధ

'మయూరి' నాయిక సుధాచంద్రన్ జీవిత కథను మహారాష్ట్రలో బి.ఏ. విద్యార్థుల ఇంగ్లీషు టెక్స్ట్‌బుక్స్‌లో పొందుపరిచారు. ఆమె జీవితం విద్యార్థులకు ఉత్తేజాన్నిస్తుందని అక్కడి విద్యాశాఖ అధికారులు భావిస్తున్నారు.



వరలక్ష్మిగారూ! ఇప్పటికీ అంతగా మీ అందాన్ని మీ వంటిమీద ఉంచుకున్నారంటే, హేట్సాఫ్!' అన్నారు రామారావు.

వరలక్ష్మికి ఏమనాలో తెలియలేదు. 'అదృష్టవంతురాల్ని కనుక—' అని వరలక్ష్మి అంటుండగానే మధ్యలో కట్ చేసి రామారావు' అవును. అంత చక్కటి అందం మన ఆఫీసులో ఇంకెవరికుందండి!' అన్నారు.

'నా ఉద్దేశం అది కాదు' అంది వరలక్ష్మి ఎటో చూస్తూ.

'నేనిక్కడున్నాను.' అని రామారావు వరలక్ష్మి భుజం తట్టారు.

'బాగుండదు. ఎవరైనా చూస్తారు' మాట అన్నదేగాని వరలక్ష్మి ఆలోచనలో పడింది. ఈ మాటలో సెక్స్ ఉందా?' ఎవరూ చూడలేదు, నయం. అదే అదృష్టం' అంది.

'మీరేదో కాంప్లెక్స్‌తో బాధపడుతున్నారు. మీకేదో కావాలి. కాని మీ మనసు అడ్డు పడుతోంది. మీరు స్వేచ్ఛగా విహరించాలనుకుంటున్నారు. కాని లోకాన్ని చూసి భయపడుతున్నారు— అంతేనా?' అంటూ రామారావు ఎదురుగా కూచున్నవాడు లేచి వరలక్ష్మి పక్కన కూచొని ఆమె భుజంమీద చెయ్యివేసి తనవైపు హత్తుకున్నారు. కాంటీన్లో అప్పుడెవరూలేరు. ఇదీ అదృష్టమే అనుకొంది.

'నాకొంప తీసేట్లున్నారు' అంటూ వరలక్ష్మి చటుక్కునలేచి అటూ ఇటూ చూసి వెళ్లిపోయింది.

'నమస్కారం వరలక్ష్మిగారూ' అంటూ రామారావు వరలక్ష్మి సీటు ముందు నిలబడ్డారు.

'నేను మీతో టీకి రాను' అంది. అప్పటికింకా ఆ సెక్షన్‌లో ఎవరూ రాలేదు.

'ఏం, ఎందుకని?'

'ఏమో, నాకు భయంగా ఉంది'

'నావల్ల మీకేమీ ప్రమాదం రాదు. నావయస్సు అలాంటిది.'

'ఏమో, ఒక అశాంతి తగ్గాలనుకుంటే ఇంకో అశాంతి చెలరేగుతుందేమోనని'

'అది ఎలాంటి అశాంతి?'

'మీకు నేను జవాబు చెప్పలేను.'

'వరలక్ష్మిగారూ, సాయంత్రం సినిమాకు వెళ్దాం మీరు రావాలి, వస్తున్నారు.' అని మాటమార్చారాయన.

'మావారు ఎదురు చూస్తుంటారు. ఆలస్యంగా వెళ్తే ఇబ్బంది. నేను రాను'

'పోనీ, మాట్నీకి వెళ్తున్నాం. మీరు వస్తున్నారు. అశాంతితో బాధపడకండి.'

'మీరేదో నన్ను ట్రాప్ చెయ్యాలని చూస్తున్నారు.'

'ఆ విధంగా అర్థమైనప్పుడు మీ మనస్సు మీకు అర్థం కాలేదా?'

'నేను రాను' అలా తాను అనడం సెక్స్ భావంతోనేనా? ఎవరైనా చూస్తారన్న భావంతోనా?

'మీరు వస్తున్నారు. అంతే' వెళ్ళిపోయారు రామారావు.

వరలక్ష్మికి లోపల బెదురుగానే ఉంది. 'ఎవరైనా చూస్తే' అనే సందేహం ఆమెను రాచిరంపాన పెడుతోంది. 'ఎవరూ చూడకపోతే ఇష్టమేనా' అని ఆమె ఆమెనే ప్రశ్నించుకుంది. 'అవును' అని చెప్పుకోడానికి ఆమెకు ఇష్టంలేదు. 'కాదు' అని చెప్పడానికి తోటి ఎంప్లాయీ ఆటో ఎక్కించి పంపిస్తే, ఇంటికిపోక సినిమాహాలుకు వచ్చినప్పుడు — మనసొప్పడం లేదు రామారావు పక్కన కూచున్నదేగాని సినిమా చూడడం లేదు వరలక్ష్మి. ఇదంతా సెక్సా?

'ఒంట్లో బాగాలేదా? అయితే ఇంకోరోజు వచ్చేవాళ్లం గదా సినిమాకి' అంటూ రామారావు వరలక్ష్మిని పొదివి పట్టుకొని ఒళ్లంతా రాస్తున్నాడు. వెచ్చగానే ఉంది ఆమె ఒళ్లు.

'ఛీ! మిమ్మల్ని బాధపెట్టాను' అన్నారు రామారావు దూరంగా జరిగి.

'కాదు. అలా అనుకోకండి' అంటూ వరలక్ష్మి రామారావు భుజం మీదికి జరిగిపోయి, తల ఆయన గుండెలమీద ఆన్చి కళ్లు మూసుకుంది.

'సినిమా చూడరా?'

'నాకు ఇలాగే ప్రశాంతంగా ఉంది' అంది వరలక్ష్మి. రామారావు ఆమెను తనలోకి మరింత హత్తుకున్నారు. ఆమె వీపుమీదుగా చెయ్యివేసి, ముందుకు పోనిచ్చారు. అక్కడామె రొమ్ములు తగిలాయి. ఆమె తన చేత్తో రామారావు చేతిని పట్టుకుంది. రొమ్ముల మీంచి ఆయన చేతిని తొలగించకుండా తన బలమంతా ఉపయోగించి మరింత గట్టిగా ఒత్తుకుంది.

'వరలక్ష్మి, మీ శరీరం నాతో మాట్లాడుతోంది' అన్నారు రామారావు.

'నాకిప్పుడు వెధవ కవిత్వం అక్కర్లేదు' అంటూ వరలక్ష్మి రామారావు మెడమీంచి తన చెయ్యి వేసి అతని తలక్రిందకి వంచి తన తలపైకెత్తింది. ఇద్దరి ముఖాలూ రాచుకుంటున్నాయి. ఆయన వరలక్ష్మి బుగ్గల్ని పట్టుకొని తన ముఖంవైపు లాక్కున్నారు. ఆమె అతని గడ్డాన్ని పట్టుకొని తన ముఖం మీదికి లాక్కుంది. ఇద్దరి పెదాలూ కలిశాయి. వారిద్దరూ పెదవులు విడవకుండా ఒకరి శరీరంలోకి ఒకరు ముడుచుకుపోతూ ఆ స్పర్శలో స్వర్గాన్ని వెతుక్కుంటున్నారు.

'ఇక్కడైతే ఇంతే— నావరం' అంటూ రామారావు, వరలక్ష్మి ఊరుపుల్ని పీడిస్తున్నారు.

'మీ ఇష్టం, రాం' అంటూ వరలక్ష్మి ఆయన పెదవులకు తన ముఖమంతా రాస్తోంది. ఇంతలో ఇంటర్వెల్‌కు లైట్లు వెలిగాయి. ఇద్దరూ సర్దుకొని కూచున్నారు. రామారావు తన ముఖంలోకి నవ్వుతూ చూస్తుంటే, వరలక్ష్మి తన శోభనం నాటి రాత్రి కూడా పడనంత సిగ్గుపడింది. ఇదంతా సెక్స్? వరలక్ష్మి ఆలోచన తెగలేదు. రామారావుతో బంధం ఏర్పడుతోందా? ఛీ!

అకస్మాత్తుగా 'నేను వెళ్తాను' అని లేచింది వరలక్ష్మి. రామారావు ఆపుతారనుకొంది. కాని రామారావు సరేనన్నారు. వరలక్ష్మి వెళ్లిపోయింది. రామారావు ఆపే ఉంటే ఏమయ్యేది?

రెండు మూడు రోజులు వరలక్ష్మి ఆఫీసుకు రాలేదు. వరలక్ష్మి ఆఫీసుకు వచ్చిన రోజున కాంటీన్‌కు వెళ్లడం చూసి రామారావు కూడా వెళ్ళారు.

'మనమీద అనుమానం రాకుండా ఆఫీసు మానేశాను. మానెయ్యకుండావస్తే, ఆ మూడ్‌లో మిమ్మల్ని వదిలి వచ్చినందుకు కసితో మీరు అందరి ముందు మరింత చనువు తీసుకోబోతారు. బాగుండదు. నేను రాకుండా మీరు ఆఫీసుకు వస్తూనే ఉంటే, ఎవరికీ అనుమానం రాదు. ఫీవర్ వచ్చిందని చెప్పి ఆ వేళ సినిమాకు వచ్చాను కాబట్టి నేను ఆఫీసుకు రాకపోవడం ఫీవర్ వల్లేననుకుంటారు లేడీ ఎంప్లాయిస్ కూడా. మీతో సరదాగా మాట్లాడకుండా ఉండలేక, వచ్చేశాను. వయసు

మీరిన మీలోని యంగ్ స్పిరిట్ నన్ను ఆకర్షిస్తోంది. యువకులు యువకులుగా ఉండడం సాధారణం. మీరు యువకులుగా ఉండడం అసాధారణం. ఈ అసాధారణమైన మీ నేచర్ నన్ను మీకు దగ్గర చేస్తోంది' అంటూ రామారావు ఏమీ అడగకుండానే వరలక్ష్మి చెప్పుకుంటూ పోయి తను టీ తాగేసి రామారావు కోసం ఆగకుండా చరచరా వచ్చేసింది.

కాస్సేపు ఆగి రామారావు తన సీటులోకి వెళ్లేముందు వరలక్ష్మి సీటు ముందు తచ్చాడి, తన పెదవులను వేళ్లతో రాచుకుంటూ ఆ వేలును ముద్దు పెట్టుకున్నారు. వరలక్ష్మి నొసలు ముడిచి 'పోకిరీ' అనుకుంది.

'ఇంతకన్న ముందుకు పోకండి' అంది వరలక్ష్మి, రామారావు తన పక్కన పడుకొని తన రొమ్ముల్ని చేతుల్తో, పెదవుల్తో పీడిస్తుంటే, అనుకూలంగా సహకరిస్తూ. ఇది సెక్సేనా?

ఆ వేళ వాళ్లింటికి రమ్మని ఇల్లు కనుక్కొనే గుర్తులు వేసి ఓ చీటీ అందించింది వరలక్ష్మి ఆక్రితం రోజు ఆఫీసులో. ఆవేళ ఆదివారం. వరలక్ష్మి కోరినట్లు రామారావు వచ్చారు. ఇంట్లో వరలక్ష్మి ఒకతే ఉంది. 'ఆయన ఊరెళ్లారు., అందుకే రమ్మన్నాను' అంది. ఇల్లంతా చూపించింది. సెక్స్ కోసమే రమ్మందా?

'చల్లకు రమ్మన్నారు మీరు, ముంతదాచడ మెందుకు?' అన్నారు రామారావు వ్యంగ్యంగా.

'మనసు చల్లబడడం కోసం రమ్మన్నాను. మీరు అలా స్పృశిస్తూ నాకు నా మనిషిగా నా కోరికల్ని భావాల్ని గౌరవిస్తూ ఉంటేచాలు. నామనస్సులో అశాంతి దూరమౌతుంది. నలభయ్యేళ్లు దాటిన నాకు సెక్స్ ఏమిటి? మీకు మాత్రం ఈ వయస్సులో సెక్స్ రాణిస్తుందా?'

## మంచి హీరో



ప్రముఖ నిర్మాత దర్శకుడు సావన్‌కుమార్ ని అతని చిత్రంలో హీరో అయిన అమీర్‌ఖాన్ డేట్స్ విషయంలో అల్లరిపెడుతున్నాడని వచ్చిన వార్త గురించి ప్రస్తావిస్తూ సావన్‌కుమార్ మా హీరో అనిల్‌కపూర్ కాదు మొదట బుక్ వేసుకునే వరకూ ప్రాధేయపడి, తర్వాత తలనొప్పిగా మారడానికి. అమీర్‌ఖాన్ అటు వంటి వాడుకాదు అంటున్నాడు.

'వరలక్ష్మిగారూ! మీలో అశాంతి తొలగడం నాకు ముఖ్యం. మిమ్మల్ని అనుభవించడం నా తాపత్రయం కాదు' అంటూ రామారావు లేచి మంచం మీద వరలక్ష్మి పక్కనే కూచూని ఆమె విడిపోయిన జాకెట్‌ను, తొలగిపోయిన చీరెను సరిచేశారు. వరలక్ష్మి ఆయన బుజం మీద తలపెట్టి ఏడ్చేస్తూ 'ఆపని నాకు తప్పనిపిస్తోంది. అది తప్పదనిపించేట్లు చేయకండి. మీరు ఇలా నేను దగ్గరగా ఉంటే చాలు రామారావుగారూ!' అంది. ఏ ప్రమాదమూరాని యంగ్ ఫీలింగ్ నాకివ్వండి ప్లీజ్!' అని రామారావు మీదికి వాలింది. రామారావు, వరలక్ష్మిని సానుభూతితో హత్తు కున్నారు.

'నేను ఎన్నాళ్లో మధనపడి మిమ్మల్ని ఎంచు కున్నాను. నాకిలాంటి దగ్గరతనం కావాలనిపించింది. మావారి దగ్గరితనంతో నాకు థ్రిల్ కలగక ఏదో అశాంతి అనిపిస్తోంది. అంత మాత్రాన మావారికి ద్రోహం చెయ్యలేను.

ప్లీజ్! సెక్స్ నాకు వద్దు. స్టిమ్యులేషన్ కావాలి ఆ ఫీలింగ్ మీరు నాకివ్వ గలరు. అదే నాక్కావలసింది.' అంది వరలక్ష్మి. ఆమె చెబుతున్నంతసేపూ రామారావు ఆమెను తాకను కూడా లేదు.

'ఇంత సన్నిహితంగా వచ్చి మగవాడు కోరే దశను మీకు దూరం చేస్తూ మిమ్మల్ని బాధపెడుతున్నానా?' అని వరలక్ష్మి రామారావు గడ్డం పుచ్చుకొని ముఖాన్ని తన వైపు తిప్పుకొని కళ్ళల్లోకి సూటిగా చూస్తూ అడిగింది.

రామారావు మాట్లాడకుండా లేచారు. వరలక్ష్మి కూడా లేచింది. తన సర్వాంగాలూ ఆయన లోకి జొప్పిస్తున్నంత గాఢంగా కౌగిలించుకొని, తన పెదవుల్ని ఆయన పెదవుల్లోకి చేర్చి ప్రశాంతంగా చుంబించింది. చీరకట్టు వెనక కనిపించకుండా ఉన్న ఆమె నడుము పక్క ముడతల్ని రామారావు పిండుతుంటే, కిలకిల్లాడుతూ ఆపట్టు వదిలించు కుంది. ఆమెలో ఉద్రేకం కలగలేదు.

ఆమె మెత్తని పొట్టమీద తన పెదవులతో రాస్తూ బొడ్డును ముద్దాడాడు.

'ఇంకా కిందుకుపోతే నా అశాంతి ఎక్కువవు తుంది. ప్లీజ్! ఈ ప్రశాంతి చాలు' అని వరలక్ష్మి అధరాలు కలిపింది.




